**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 08.05.2017.**

# ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి కళ్ళజోళ్ళు వాటర్ బాటిళ్ళ పంపిణి

విజయవాడ పోలీస్ కమీషనరేట్‌లో ఈ రోజు అనగా ది.08.05.2016న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్. గారు పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నందు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అందరికి ఎండలకు ట్రాఫిక్ డ్యూటీలో ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఎండకు సూర్యుని ద్వారా విడుదలైన సూర్యరశ్మినుండి కళ్ళకు హానికలుగకుండా ఉండటానికి కళ్ళజోళ్ళను, ఊపిరితిత్తులలోనికి దుమ్ము చేరకుండా మాస్కులను మరియు వాటర్ బాటిల్స్‌తో కూడి ఉన్న ఒక బ్యాగ్‌ను ట్రాఫిక్ లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది అందరికి అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ విజయవాడ సిటీలోకి ప్రవేశించగానే ముందుగా రోడ్డుమీద కనిపించేది ట్రాఫిక్ పోలీసువారు, మీరు ట్రాఫిక్ డ్యూటీనందు హుందాగా కనిపించాలి, తమ డ్యూటీ పాయింట్లనుందు నిబద్ధతతో పనిచేయ్యాలి, ప్రజలకు తగిన సహాయ సహకారాలు అందిస్తూ, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజటకు సహకారం అందించడంవల్ల పోలీసుల ప్రతిష్ట ఇనుమడిస్తుంది. దీనివలన ప్రజలకు వీరు మనకోసమే కష్ట పడుతున్నారు అనే భావన ప్రజలలో కలుగుతుంది. మనం ప్రజలతో మర్యాధగా మాట్లాడాలి మన ఉద్యోగం సమాజంకోసం మనం సమాజంకోసం కష్టపడితే ప్రజలు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారు. ట్రాఫిక్ డ్యూటీ నిర్వహిస్తున్న ప్రతి సిబ్బంది మనసుతో, మైన్డ్ ఉపమోగించి అందరూ అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.

ఈ సదస్సులో శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్., డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ గారు, శ్రీ.జి.వి.జి అశోక్ కుమార్‌గారు, ఐ.పి.ఎస్., అడ్మిన్ డి.సి.పి గారు, శ్రీ టి.వి.నాగరాజు, అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ గారు, శ్రీ డి.శ్రావణ్ కుమార్, ఎ.సి.పి, ట్రాఫిక్ డివిజన్-2, శ్రీ మురళి కృష్ణ, ఎసిపి, ట్రాఫిక్ డివిజన్-3, శ్రీ ఎం.వెంకటేశ్వర్లు, ఎసిపి, ట్రాఫిక్ డివిజన్-1, అన్నిడివిజన్ ట్రాఫిక్ ఇనస్పెక్టర్స్, ట్రాఫిక్ ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --